ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY




పెద్దపల్లి
జిల్లా వార్తలు


5★ ఆదివారం 17 మార్చి 2024

ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై బీఆర్ఎస్ నిరసనలు

ఓసీపీ-1 అధికారులను అభినందించిన సీఎండీ

8లో..





- పార్లమెంట్ ఎన్నికలకు విడుదలైన షెడ్యూల్
- ఏప్రిల్ 18న నోటిఫికేషన్.. 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- మే 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్
- ఫలితాల కోసం 22 రోజుల నిరీక్షణ
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

పార్లమెంట్ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల కమిషనర్ శనివారం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. అప్పటి నుంచే దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, జిల్లాలో కూడా వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సాయంత్రం 4 తర్వాత నుంచి నిలిపివేశారు. దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తుండగా, రాష్ట్రంలో మాత్రం 4వ విడతలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నది. అదే రోజు నుంచి ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన చేయనున్నారు. ఉపసంహరణలకు 29వ తేదీ వరకు గడువు విధించారు. మే 13వ తేదీన ఎన్నికల పోలింగ్ జరగనున్నది. జూన్ 4వ తేదీన దేశవ్యాప్తంగా కౌంటింగ్ జరగనున్నది. పెద్దపల్లి పార్లమెంట్‌కు సంబంధించి నామినేషన్లను పెద్దపల్లిలోనే స్వీకరించనున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం పెద్దపల్లి కావడంతో ఇక్కడనే నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ నియోజకవర్గం నాలుగు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది. పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలు పెద్దపల్లి జిల్లాలో, మంథని నియోజకవర్గం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో, ధర్మపురి జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలో ఉంది. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాలు మంచిర్యాల జిల్లాల్లో ఉన్నాయి.

పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు..

క్రసం.	నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	సర్వీస్ ఓటర్లు	మొత్తం
1.	పెద్దపల్లి	126404	129965	07	264	256640
2.	రామగుండం	110255	109970	26	213	220464
3.	మంథని	117271	121820	17	155	239263
4.	ధర్మపురి	111962	117647	06	133	229748
5.	మంచిర్యాల	138472	140559	25	334	279390
6.	చెన్నూర్	95974	97264	07	134	193379
7.	బెల్లంపల్లి	86802	88530	13	163	175508
	మొత్తం	787140	805755	101	1396	1594392

● ఎన్నికల అధికారిగా కలెక్టర్..

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వ్యవహరించనున్నారు. ఆయా నియోజకవర్గాలకు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన వాళ్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించనున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను జిల్లాలోని సెంటినరీ కాలనీ వద్ద గల జేఎన్‌టీయూ కళాశాల కౌంటింగ్ కేంద్రానికి తరలించి భద్రపరచనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు నెల రోజులు, ఎన్నికల నిర్వహణకు నెల రోజుల సమయం ఉంది. పోలింగ్ అనంతరం అభ్యర్థులకు 22 రోజుల పాటు నిరీక్షణ తప్పదు.

పార్లమెంట్ పరిధిలో 15,94,342 మంది ఓటర్లు..

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు న్నాయి. పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి, రామగుండం, మంథని, జగిత్యాల జిల్లాలో ధర్మపురి, మంచిర్యాల జిల్లాలో మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి జిల్లాలు ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రం పెద్దపల్లి జిల్లా కావడంతో జిల్లా ఎన్నికల అధికారిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 15,94,392 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 7,87,140, మహిళలు 8,05,755, థర్డ్ జెండర్ 101మంది, సర్వీస్ ఓటర్లు 1,396 మంది ఉన్నారు. అత్యధికంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 2,56,640 మంది ఓటర్లుండగా, అత్యల్పంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో 1,75,508 మంది ఓటర్లున్నారు. పెద్దపల్లి నియోజకవర్గం ఏర్పాటైన నాటి నుంచి 17సార్లు ఎన్నికలు జరగగా, ప్రస్తుతం జరగబోయే ఎన్నిక 18వసారి కావడం గమనార్హం. 1500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ బూతును ఏర్పాటు చేస్తుండగా, మొత్తం కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీంతో అసెంబ్లీ ఎన్నికల కంటే పోలింగ్ బూతుల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి.

ఎన్నికల కోడ్ పక్కాగా అమలుచేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలుచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల 2024కు షెడ్యూల్ విడుదల చేసిందని, దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. దేశంలో 7దశల్లో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని, మన తెలంగాణలో పోలింగ్ నాలుగో దశలో మే 13వ తేదీన జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి(ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు, వాల్‌రైటింగ్స్ తొలగించాలని, 48గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలుఫొటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్, జిల్లా వెబ్‌సైట్‌లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటోలను తొలగించాలన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. ఈ వీడియో సమావేశంలో ఆర్‌డీఓ హనుమా నాయక్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి రద్దు : కలెక్టర్

పెద్దపల్లిటౌన్, మార్చి 16: లోక్‌సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.

ఎస్సీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్



సమావేశంలో మాట్లాడుతున్న వడ్డేపల్లి రాంచందర్

జ్యోతినగర్, మార్చి 16: రామగుండం, ఎన్టీపీసీ ఎస్సీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జాతీయ ఎస్సీ కమిషన్ షభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. శనివారం ఈడీసీ మిలీనియం హాల్లో ఎన్టీపీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓపెన్ ఫోరంలో రామ్‌చందర్ మాట్లాడుతూ ప్రాజెక్టులో విధినిర్వహణకు సంబంధించి ఏ ఎస్సీ ఉద్యోగి అయినా వివక్షతకు గురైతే నేరుగా ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రిజర్వేషన్ల అమలకు సంబంధించి ఉద్యోగులు తమ సమస్యలను కమిషన్ సభ్యుడి దృష్టికి తెచ్చారు.ఎగ్జిక్యూటివ్ క్యాడర్లో పదోన్నతులలో తమకు అన్యాయం జరుగుతుందని కొంతమంది ఎస్సీ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విషయాలు తమకు రాత పూర్వకంగా ఇవ్వాలని రామ్‌చందర్ అన్నారు. సమావేశంలో ఎస్సీ కమిషన్ డైరెక్టర్(హైదరాబాద్) సునీల్ కుమార్ బాబు, ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

● రిజర్వేషన్ల అమలులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

ఎన్టీపీసీ సంస్థలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ సక్రమంగా అమలు కావాలని, ఈ విషయంలో యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ స్పష్టం చేశారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, ఇతర ఉన్నతాధికారులతో కమిషన్ సభ్యుడు సమీక్షించారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలని వినతి

పెద్దపల్లి రూరల్, మార్చి 16 : నాలుగు నెలలుగా ఈజీఎస్‌లో ఉద్యోగులకు వేతనాలు రావడం లేదని శనివారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావులకు వేరువేరుగా వినతిపత్రాలు అందించారు. గత నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఇంట్లో గడవడం ఇబ్బందిగా ఉందని, వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఉపాధిహామీ ఉద్యోగుల జిల్లా చైర్మన్ బోంగాని వెంకటేష్‌గౌడ్, జాక్ కోకన్వీనర్ రాజయ్య, కంప్యూటర్ ఆపరేటర్‌ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుజాత, సంధ్య, దివ్య, కళ, మధునమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

కోల్‌సిటీ, మార్చి 16: ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ద్వారకానగర్, చంద్రబాబుకాలనీ, అంబేద్కర్‌నగర్‌లలో మహిళా సమాఖ్యలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1 నాటికి 18సంవత్సరాలు నిండినవారంతా ఓటు నమోదు చేసుకునేలా ఇంటింటా తిరిగి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మెప్మా డీఎంసీ శ్వేత, సీఓలు ఊర్మిళ, సమంత, మహిళా సంఘాల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

యువత వనరులను సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ అరుణశ్రీ



వెంకట్రావుపల్లిలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

జూలపల్లి, మార్చి 16 : గ్రామాల్లోని యువత, విద్యార్థులు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అదనపు కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లిలో శనివారం ఏర్పాటుచేసిన మినీ గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ అరుణశ్రీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 15 గ్రందాలయాలను ఆయా గ్రామాల్లో ఏర్పాటుకు కృషి చేశామన్నారు. మినీ గ్రంథాలయం ఏర్పాటు కోసం తమ గ్రామ పంచాయతీ భవనాల్లో ఒక రూమ్ ఏర్పాటు చేసినట్లైతే మంజూరు చేయించేందుకు కృషి చేయనున్నట్లు వివరించారు. ఉద్యోగాల కోసం పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ పేద యువతకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజా, ఎంపీపీ రమాదేవి, ఎంపీవో కిరన్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు, మార్చి 16 : నేటి యువత గ్రంథాలయ పటణాన్ని అలవర్చుకోవాలని అదనపు కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రంథాలయ భవన(పౌరపట్టణ మందిరం)ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమయం దొరికినప్పుడల్లా పుస్తకాలను చదవాలని దాంతో విజ్ఞానం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి, జడ్పీచైర్‌పర్సన్ మండే రుణుక, ఎంపీడీవో భాస్కరరావు, తహసీల్దార్ స్వర్ణ, ఎంపీవవో అనిల్‌రెడ్డి, గ్రంథాలయ సెక్రటరీ ఏబీఎన్ రాజు, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, గ్రామ సిబ్బంది యువత తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లిలో..

కాల్వశ్రీరాంపూర్, మార్చి 16: మండలంలోని పెగడపల్లిలో నూతనంగా గ్రంథాలయాన్ని శనివారం ఎంపీపీ నూనేటి సంపత్ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీటీసీలు సుముఖం నిర్మలమల్లారెడ్డి, జెట్టి దేవేందర్, గ్రామ కార్యదర్శి బూర్ల సౌజన్య, గ్రంథాలయ నిర్వాహకులు సంపత్, నూనేటి కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను అప్‌డేట్ చేసుకోవాలి : కలెక్టర్



నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

పెద్దపల్లి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : కెరియర్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే మార్కెట్ డిమాండ్ ప్రకారం ఎప్పటికప్పుడు మన నైపుణ్యాలను అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి పట్టణంలోనీ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న జిల్లా సమాఖ్య భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన టాస్క్ నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు విద్యార్హతలతోపాటు ఇతర నైపుణ్యాలు ఉంటే ఉపాధి లభిస్తుందన్నారు. వివిధ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు ముందస్తుగా అందించి ఉద్యోగ నిర్వహణకు వారిని సన్నద్ధం చేసేందుకు నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లాలో టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభించామని, జూన్ మాసంలో కంపెనీలు ఉపాధి డ్రైవ్ చేపడుతాయని, అంతకంటే ముందు ఒక బ్యాచ్‌కు శిక్షణ అందించి వారిని సన్నద్ధం చేసేందుకు టాస్క్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా టాస్క్ సెంటర్‌ను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ ఏ గంగా ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మేయర్

కోల్‌సిటీ, మార్చి 16: రామగుండంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని మేయర్ బంగి అనీల్ కుమార్ అన్నారు. శనివారం 42వ డివిజన్ మేదరిబస్తీలో రూ.45లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, కార్పొరేటర్లు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, ఎండీ ముస్తాఫా, నాయకులు ఆడెపు దశరథం, కీర్తి నాగరాజు, గట్ల రమేష్ పాల్గొన్నారు.

షాపులను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

గోదావరిఖనిలో నిషేద ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను అమ్ముతున్న దుకాణాలను శనివారం నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్‌లలో దుకాణాలలో తనిఖీలు నిర్వహించి 50కిలోల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకోవడంతో పాటు దుకాణాల నిర్వాహకుల నుంచి రూ.9వేల జరిమానాను వసూలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్ వైకుంఠం, కిరణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మధుకర్, సూపర్‌వైజర్ గాంధీ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మతి స్థిమితం లేని వ్యక్తి మృతి

ఎల్లారెడ్డిపేట, మార్చి 16: మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని మతి స్థిమితం లేని వ్యక్తి(53) శనివారం రాత్రి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రోడ్డుపై నుంచి నడుచుకుంటూ తిమ్మాపూర్ వైపునకు వెళుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిని ఎల్లారెడ్డిపేట నుంచి కామారెడ్డి వైపునకు ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

ఖనిలో గంజాయి పట్టివేత

● పోలీసుల అదుపులో నలుగురు యువకులు

కోల్‌సిటీ, మార్చి16: గోదావరిఖని గంగానగర్‌లో శనివారం తెల్లవారుజామున నలుగురు యువకుల వద్ద నుంచి కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పాత నేరస్థుల నుంచి ఈ గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. నలుగురు యువకులపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

హుజూరాబాద్‌లో ఒకరి అరెస్టు

హుజూరాబాద్, మార్చి 16: హుజూరాబాద్ పట్టణంలోని రంగనాయకుల గుట్ట సమీపంలోని ఒడ్డెర కాలనీకి చెందిన దుండుగుల వెంకటేష్ అనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు శనివారం టౌన్ సీఐ బొల్లం రమేష్ తెలిపారు. వెంకటేష్‌పై గతంలో గంజాయి కేసు నమోదు కాగా పరారీలో ఉన్నాడు. పట్టణ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా వెంకటేష్ పోలీసులను చూపి పారిపోతుండగా, పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేటలో వడగళ్ల వాన


అడవిపదిరలో కురిసిన వడగళ్లు


వన్‌పల్లిలో వడగళ్ల వానకు నేలకొరిగిన వరిపంట

వీర్నపల్లి, మార్చి 16: వీర్నపల్లి మండలంలోని వన్‌పల్లి, శాంతినగర్, అడవి పదిర, రంగంపేట గ్రామాలతో పాటు పలు తండాల్లో శనివారం సాయంత్రం వడగళ్లతో కూడిన వర్షం కురిసింది. ఈ అకాల వర్షానికి పొట్టదశకు వచ్చిన వరిపంట భారీస్థాయిలో దెబ్బతినే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలుచోట్ల వరిపంట నేలకొరగడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అడవిపదిరలో రెండు కరెంట్ స్తంభాలు నేలకూలాయి. ఇంకా 15 నుంచి నెల రోజులకు కోతలు ప్రారంభం కానుండడంతో ఇంతలోనే వడగళ్లతో రైతులకు కడగండ్లు మిగిల్చనుందని వారు వాపోయారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలంలో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. ఆకాశమంతా మేఘావృతమై వానపడడంతో రహదారులు నీటితో నిండిపోయాయి. మండల కేంద్రంతో పాటు పదిర, హరిదాస్‌నగర్, వెంకటాపూర్, దుమాల, అల్మాస్‌పూర్, రాజన్నపేట, గుండారం, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో వడగళ్ల వాన పడింది. పొట్టదశకు వచ్చిన వరి పంట చేతికందకుండాపోతోందని రైతులు ఆందోళన చెందారు. నష్టం మిగుల్చుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రుద్రంగిలో దుకాణాల్లోకి చేరిన వరదనీరు

రుద్రంగి, మార్చి 16: రుద్రంగి మండల కేంద్రంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంలోని కోరుట్ల - వేములవాడ ప్రధాన రహదారికి ఇటీవల ఎత్తు పెంచడంతో దుకాణ సముదాయాలు కిందికి కావడంతో శనివారం రాత్రి కురిసిన వర్షానికి బస్టాండ్ నుంచి ఇందిరాచౌక్ వరకు గల దకాణాల్లోకి వరద నీరు వెళ్లింది. ఇందిరాచౌక్‌లోని ఓ బట్టల దుకాణంలో బట్టలు తడిసి ముద్దయ్యాయి. వరద నీరు దుకాణాల్లోకి రాకుండా మురికికాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, దుకాణదారులు కోరుతున్నారు.


దుకాణంలోకి చేరిన నీరు

పోలీసు కస్టడీకి మాజీ తహసీల్దార్

కరీంనగర్ అర్బన్, మార్చి 16: నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడమే కాకుండా బాధితుడి భూమిని ఆక్రమణకు పాల్పడిన కేసులో అరెస్టు అయి కరీంనగర్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్‌ను పోలీసులు 48 గంటల కస్టడీకి తీసుకున్నారు. కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ఉదయం 10 గంటలకు కస్టడీకి తీసుకోగా సోమవారం ఉదయం 10 గంటలకు మళ్లీ జైలుకు తరలించనున్నారు. కస్టడీకి తీసుకున్న అనంతరం ఎమ్మార్వోను అతని ఇల్లు, గెస్ట్‌హౌస్‌లకు తీసుకువెళ్లి సోదాలు నిర్వహించారు. ఎమ్మార్వోపై నమోదైన కేసుకు సంబంధించి కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.


శ్రీనివాస్‌ను అతని ఇంటికి తీసుకెళ్తున్న పోలీసులు

కొండగట్టులో ముగిసిన పవిత్రోత్సవాలు

మల్యాల, మార్చి 16: కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధానంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న పవిత్రోత్సవాలు శనివారంతో ముగిసాయి. చివరి రోజు స్వామి వారికి క్షీరాభిషేకం, సహస్ర నాగవల్లిదళ అర్చన, పట్టు వస్త్రాలంకరణ, దివ్య ప్రబంధ పారాయణం, హవనం, పూర్ణాహుతి, దేవతా ఉద్వాసనం, శ్రీ స్వామి వారికి పవిత్రధారణ, మహదాశీర్వచనం, పండిత సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో పవిత్ర ప్రధానం, సహస్రదీపాలంకరణ, గరుడ వాహన సేవ కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేదపండితులు ఘనంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల ముగింపు రోజు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ మారుతీ, ఏఈవో అంజయ్య, ఆలయ పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాస్‌శర్మ, ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేంద్రప్రసాద్, రఘు ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

● నూతన విగ్రహాల ప్రతిష్ట

ఆలయంలో నూతనంగా సీతా,రామ,లక్ష్మణ, భేతాళుడు, పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీదేవి, భూదేవి, వెంకటేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. వీటిని పలువురు భక్తులు దేవస్థానానికి అందించగా ప్రతిష్ఠించడానికి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ప్రాణప్రతిష్ట అనంతరం యాగశాల, ప్రధాన ఆలయంలో ప్రతిష్ఠించారు.


పూర్ణాహుతి నిర్వహిస్తున్న వేదపండితులు

జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్స్ స్వాధీనం

● రెండు క్రషర్ల యజమానులపై కేసు నమోదు

తంగళ్లపల్లి, మార్చి 16: అనుమతి లేకుండా జిలెటిన్‌స్టిక్స్, డిటోనేటర్స్ వినియోగిస్తున్న క్రషర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ట్రైనీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి తెలిపారు. శనివారం తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్‌హెచ్‌వో, ట్రైనీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో గోపాల్‌రావుపల్లి గ్రామానికి చెందిన మీరాల భాస్కర్ జిల్లెల్ల గ్రామ శివారులోగల శాంభవి స్టోన్ క్రషర్ మేనేజింగ్ పార్టనర్‌గా ఎనిమిది సంవత్సరాలుగా క్రషర్ వ్యవహారాలు చూసుకుంటున్నాడు. శాంభవి క్రషర్ పక్కనే ఉన్న గుట్టను బ్లాస్ట్ చేయడానికి సిద్దిపేటకు చెందిన విజయ్ ఎక్స్‌ప్లోజివ్ షాప్‌లో ఎక్స్‌ప్లోజివ్స్‌ను తీసుకువచ్చి ఆ గుట్టకు అమర్చి గుట్టను పేల్చి బండను సేకరిస్తున్నారు. నాలుగు నెలల క్రితం సిద్ధిపేటలోని విజయ్ ఎక్స్‌ప్లోజివ్స్ షాప్ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఎక్స్‌ప్లోజివ్స్‌లను భాస్కర్ కొనుగోలు చేసి క్రషర్ పరిసర ప్రాంతాల్లో డస్ట్‌లో డంప్ చేశాడు.ఈ క్రమంలో గుట్టను బ్లాస్ట్ చేయడానికి కొంత ఎక్స్‌ప్లోజివ్స్ బయటకు తీసి గుట్టను బ్లాస్ట్ చేయడానికి చూస్తున్న క్రమంలో సమాచారం అందుకుని క్రషర్ దగ్గర భాస్కర్‌ను అదుపులోకి తీసుకొని 83 ఎంఎం ,సైజ్ గల 87 జిలేటిన్ స్టిక్స్, 35 ఎంఎం సైజ్ గల 249 జిలాటిన్ స్టిక్స్, 20 మీటర్ల రెడ్ వైర్ స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే ఓగులపూర్ గ్రామా శివారులో ఉన్న చేమంతి స్టోన్‌క్రషర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చేమంతి స్టోన్ క్రషర్ యజమానులు అయిన సిరిసిల్ల పట్టణం రెడ్డివాడకు చెందిన మడుకు శ్రీకాంత్‌రెడ్డి, పెద్దూర్ గ్రామానికి చెందిన కసారం సాగర్‌బాబు అనే ఇద్దరు వ్యక్తులు స్టోన్ క్రషర్‌లో అక్రమంగా అనుమతి లేకుండా ఫ్యూజ్‌లు, డిటోనేటర్స్, జిలెటన్ స్టిక్స్‌లు నిల్వ ఉంచినట్లు సమాచారం అందిదన్నారు. క్రషర్ లో తనిఖీలు నిర్వహించి 196 ఫ్యుజ్‌లు, 25 ఎంఎం జిలటిన్‌స్టిక్స్ 1087 , డిటోనేటర్స్ 897ఉండగా వాటిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


స్వాధీనం జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్స్

ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి : బీజేపీ

కరీంనగర్ టౌన్, మార్చి 16: జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించే ప్రధాని మోదీ విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో పార్లమెంట్ ముఖ్య నేతల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తప్పుడు హామీలు, భూటకపు మాటలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచినా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఆ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ తెలంగాణలో 12 పార్లమెంట్ స్థానాల్లో గెలవబోతోందన్నారు. కవిత అరెస్టుకి బిజేపి కి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

ఓదెల మార్చి 16: మండల కేంద్రానికి చెందిన బిటెక్ విద్యార్థి ముద్దసాని వెంకట సాయి (27) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బీటెక్ పూర్తి చేసి నాలుగేళ్లు అయినా కూడా, ఉద్యోగం రాలేదు. ఉద్యోగం కోసం పలు పోటీ పరీక్షలు రాసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో మనస్థాపం చెందిన వెంకటసాయి శుక్రవారం ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుని తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్‌రెడ్డి తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య

జ్యోతినగర్, మార్చి 16: స్థానిక ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన ఎం వెంకటయ్య(85) అనే వృద్ధుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎన్టీపీసీ పోలీసులు తెలిపారు. మృతుని కొడుకు, కోడలు ఒక శుభకార్యం నిమిత్తం శుక్రవారం హైదరాబాద్ వెళ్లారు. వృద్ధాప్యంతో జీవితంపై విరక్తి చెంది ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడని, ఈ మేరకు మృతుని కుమారుడు బచ్చు శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

ధర్మారం,మార్చి16: మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలో ఓ వ్యవసాయ బావిలో శనివారం మధ్యాహ్నం క్రేన్ సహాయంతో పూడిక తొలగిస్తుండగా జరిగిన ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన లక్కాకుల రాజయ్యకు చెందిన వ్యవసాయ బావిలో గ్రామంలో ఉంటున్న నూర వెంకటస్వామి, తండ్రి సైదులు, తల్లి కళమ్మ, మరో ఇద్దరు కలిసి క్రేన్ సహాయంతో పూడిక తొలగిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో వ్యవసాయ బావిలో నూర వెంకటస్వామి(22) పూడికను క్రేన్ డబ్బాలో పోస్తుండగా డబ్బాను ముట్టుకోవడంతో కరెంట్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతిచెందాడు. సంఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

లారీ బోల్తా : డ్రైవర్ మృతి

సుల్తానాబాద్, మార్చి 16: సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ రహదారిపై శనివారం తెల్లవారుజాము ఐదున్నర గంటలకు లారీ బోల్తా పడింది. క్యాబిన్‌లో ఇరుక్కుపోయి తీవ్రగాయాలతో ఉన్న డ్రైవర్‌ను పోలీసులు ఆస్పత్రికి తరలించగా చికిత్స చెందుతూ మృతిచెందాడు. హైదరాబాద్ నుంచి చెత్త లోడ్‌తో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాజానంద్‌గామ్‌లోని చెత్త ఆధారిత పవర్ ప్లాంట్‌కు వెళుతుండగా సుల్తానాబాద్ ఐబీ చౌరస్తా దాటిన తర్వాత మూలమలపు వద్ద లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. మహారాష్ట్రలోని గుంధియా జిల్లా సిర్పూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ రాజన్ లారీ క్యాబిన్‌లోనే తీవ్ర గాయాలతో ఇరుక్కుపోయారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ శ్రావణ్‌కుమార్, పోలీసులు, గాజుల రాజమల్లు తదితరులు ఆస్పత్రికి తరలించారు. అతను చికిత్స పొందుతూ మృతిచెందగా, క్లీనర్ హితేంద్ర మున్నాలాల్ తీవ్రంగా గాయపడ్డాడు.

వెంకయ్యకుంటలో చోరీ

ముస్తాబాద్, మార్చి 16: మండలంలోని వెంకయ్యకుంటలో శుక్రవారం చోరీ జరిగింది. ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కంకణాల మల్లవ్వ తన ఇంటికి తాళం వేసి తన కొడుకు ఇంటి దగ్గర పడుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి బీరువాలోదాచి ఉంచిన రూ. 86 వేల నగదును చోరీ చేశారు. బంగారు రింగులు, పట్టగొలుసులు ఎత్తుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

చొప్పదండి 16 : చొప్పదండి శివారులోని డి 87 కెనాల్ వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యమయింది. ఎస్ఐ ఉపేంద్రచారి కథనం మేరకు పట్టణంలోని ఝాన్సీ స్కూల్ దగ్గర కెనాల్‌లో గుర్తుతెలియని మృతదేహం ఉందని లష్కర్ గోపాల్ ఇచ్చిన సమాచారం మేరకు మృతదేహాన్ని బయటకి తీసి అక్కడే పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. 15 రోజుల క్రితమే చనిపోయినట్లు తెలుస్తుందని మృతుడు సుమారుగా 30 నుండి 40 సంవత్సరాల వయస్సు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట ,మార్చి 16: ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామ శివారులోని కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై శనివారం బైకు అదుపుతప్పి రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో మండలంలోని బండలింగంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి రాగుల దేవయ్య తీవ్ర గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడిని 108వాహనంలో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

బావిలో పడి వ్యక్తి మృతి

రాయికల్, మార్చి 16: ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఇటిక్యాలలో జరిగింది. ప్రకాశం జిల్లాకు చెందిన ఇంటూరి సుభాష్ (25) కూలీ పనుల నిమిత్తం ఇటిక్యాలకు వలస వచ్చాడు. ఈ నెల 10వ తేదీన రాత్రి 8 గంటల ప్రాంతంలో సుభాష్ బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి ఇటిక్యాల శివారులోని వ్యవసాయ బావిలో పడి చనిపోయాడు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై అజయ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

హుజూరాబాద్‌రూరల్, మార్చి 16 : మండలంలోని సింగాపూర్ గ్రామ శివారులోని లింగాపూర్ క్రాస్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఆగి ఉన్న ఓ లారీని వెనుక నుంచి టాటా ఏసీ ఆటో ఢీకొన్న ఘటనలో ఒకరూ మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం గ్రామానికి చెందిన కెమ్మసారపు తిరుపతి(40) శుక్రవారం హుజూరాబాద్‌లో ఉండే తన అమ్మను చూసేందుకు అదే గ్రామానికి చెందిన ఎండీ గఫార్‌తో కలిసి టాటా ఏసీ ఆటోలో బయల్దేరాడు. ఆటో సింగాపూర్ గ్రామ శివారులోని లింగాపూర్ క్రాస్ వద్దకు రాగా, చీకట్లో నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి ఆటో ఢీకొట్టింది.ఈ ఘటనలో తిరుపతి అక్కడికక్కడే మృతి.. చెందగా గఫార్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు అక్కడికి చేరుకుని క్షతగాత్రుడిని హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య కెమ్మసారపు వెంకటలక్ష్మీ ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

మెట్‌పల్లిలో గుర్తుతెలియని వాహనం ఢీ

● ముగ్గురికి తీవ్ర గాయాలు

మెట్‌పల్లి, మార్చి, 16 : మెట్‌పల్లి అనుబంధ గ్రామమైన ఆరుపేట గ్రామ బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలపాలయ్యారు. శనివారం రాత్రి ఆరపేట బస్టాండ్‌లో బాదినేని భూమక్క, నల్ల లక్ష్మీ, శనిగారపు తుక్కవ్వలు బస్సు దిగి రోడ్డు దాటుతుండగా వేగంగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. స్థానికులు గమనించి ముగ్గురిని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలం పరిశీలించి గాయాలపాలైన మహిళల వద్ద వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాజన్న సేవలో ప్రముఖులు

వేములవాడ టౌన్, మార్చి 16 : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉపలోకయుక్త జస్టిస్ వి నిరంజన్‌రావు కుటుంబ సమేతంగా శ్రీస్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం వారికి శ్రీస్వామి వారి నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం గావించగా ఆలయ సూపరిండెంట్ నాగుల మహేష్ రాజన్న ప్రసాదాన్ని అందేశారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రాజన్న ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వస్తి స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొని కోడెమొక్కు చెల్లించుకున్నారు.

తండ్రిపై గొడ్డలితో తనయుడి దాడి

రాయికల్, మార్చి 16: మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన మ్యాకల అంజయ్య తన తండ్రి గంగారెడ్డిని డబ్బుల విషయంలో శుక్రవారం రాత్రి గొడ్డలితో దాడి చేసినట్లు రాయికల్ ఎస్సై అజయ్ పేర్కొన్నారు. దీంతో గంగారెడ్డి తలకు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గంగారెడ్డి చెల్లెలు బద్ది సులోచన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రధాని పర్యటన సందర్భంగా జగిత్యాలలో ట్రాఫిక్ ఆంక్షలు

జగిత్యాల టౌన్, మార్చి 16 : జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 18న దేశ ప్రధాన మంత్రి మోదీ పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ శనివారం పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు భారీ వాహనాల అనుమతి లేదన్నారు. ఆదివారం ఎలాంటి డ్రోన్లు ఎగురవేయడానికి అనుమతి లేదన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం దృష్ట్యా విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు వీలైనంత త్వరగా చేరుకోవాలన్నారు.

వాహనాల మళ్లింపు

కరీంనగర్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు ధరూర్ కెనాల్ నుంచి బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్లాలి. నిజామాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి బైపాస్ ద్వారా ధరూర్ కెనాల్ మీదుగా వెళ్లాలి.

ధర్మపురి నుంచి కరీంనగర్ వైపు వెళ్లేవారు తమ వాహనాలను జగిత్యాల రూరల్ మండలం పొలాస నుంచి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా ధరూర్ కెనాల్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. కరీంనగర్ నుంచి ధర్మపురి వైపు వెళ్లేవారు తమ వాహనాలను ధరూర్ కెనాల్ మీదుగా తిమ్మాపూర్ బైపాస్ మీదుగా పొలాస గ్రామం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.

ధర్మపురి నుంచి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలను జగిత్యాల రూరల్ మండలం పొలాస నుంచి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా ధరూర్ కెనాల్ మీదుగా బైపాస్ రోడ్‌లో కోరుట్ల వైపు వెళ్లేలా దారి మళ్లించారు. ట్రాఫిక్ ఆంక్షలను ప్రతి ఒక్కరూ పాటించాలని పోలీసులు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

● కమాన్‌పూర్ : మండలంలోని గుండారం ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో అమ్మకు వందన కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థులు తల్లుల పాదాలకు నమస్కరించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి.. గెలుపొందిన విజేతలకు హెచ్‌ఎం గోపాల్ బహుమతులను ప్రదానం చేశారు.

● ముత్తారం : మండలంలోని మైదంబండలో పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ మాదకద్రవ్యాలు, భేటీ బచావో.. బేటి పడావోపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం అవగాహన కల్పించారు. కళాకారులు బృందం లీడర్ జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మక్క, బుర్ర శంకర్‌గౌడ్, ఇల్లందుల మల్లేష్‌గౌడ్, శైలేంద్ర రాజన్న, జిన్నా రమ, కన్నూరి రేణుక, శ్రీవల్లి పాల్గొన్నారు.

● ముత్తారం : మండలంలోని పోతారం గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీలు శనివారం ప్రారంభించారు. మండల కాంగ్రెస్ నాయకులు గోవిందుల పద్మ, చెల్కల జితేందర్ యాదవ్, నర్ర మల్లయ్య, కిరణ్, బండ సమ్మయ్య, నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య పాల్గొన్నారు.

● పాలకుర్తి : మండలం పరిధిలోని బామ్లానాయక్ తండాలోని ఇండ్లకు పట్టాలివ్వాలని,తండా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ ఉపసర్పంచ్ జ్యోతిశంకర్ నాయక్ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబును శనివారం సచివాలయంలో కలిసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు.డిసీసీ ప్రధానకార్యదర్శి సూర సమ్మయ్యతో కలిసి మంత్రిని కలవడంతో మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

● కమాన్‌పూర్ : మండలంలోని గుండారంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనకు శనివారం భూమి పూజ జరిగింది. ఈ నెల 30నుంచి ఏప్రిల్ 4 వరకు ఉత్సవాలు జరగనున్నాయి.

● ఓదెల : మండల సరిహద్దులోగల గుంపులలో శనివారం పోలీస్ పికెట్‌ను ఏర్పాటు చేశారు. మండల సరిహద్దు, ప్రధాన రహదారి కావడంతో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్‌ను సుల్తానాబాద్ సీఐ జగదీష్ సందర్శించారు. వెంట పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి, ఏఎస్‌ఐ లు సిబ్బంది ఉన్నారు.

● రామగిరి : మండలంలోని కల్వచర్ల గ్రామంలోని రేండ్ల వెంకటయ్య స్మారక శ్మశానవాటికలో రేండ్ల శారద కుమారస్వామి దంపతులు సొంత ఖర్చులతో బోర్‌ను ఏర్పాటు చేశారు. మూన్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రేండ్ల కొమురయ్య, మాజీ వార్డ్ సభ్యుడు బూస బాపన్న, బూస గ్రామపెద్దలు పాల్గొన్నారు.

● ఎలిగేడు : మండల కేంద్రంలో గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర కొండయ్యగౌడ్‌కు యువకులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. తాటిపల్లి రమేష్‌బాబు, మహేష్ స్థానిక యువకులు పాల్గొన్నారు.

● మంథని : మున్నూరుకాపు సంఘం మహాసభ జిల్లా కన్వీనర్‌గా మంథనికి చెందిన ఇనుముల సతీష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఈమేరకు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ కార్యాలయంలో ఇనుముల సతీష్‌కు నియామకపు లేఖను ఆయన అందించారు.

● ఓదెల : మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ వారోత్సవాన్ని నిర్వహించారు. ఓదెల తారకరామకాలనీ ఐదవ అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ ఉమాదేవి పాల్గొన్నారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు పిట్టల ఉమా, ఏఎన్‌ఎంలు సమ్మమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

● సుల్తానాబాద్ : మండలంలోని గర్రెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఇందులో ఐసీడీఎస్ సూపర్ వైజర్స్, అంగన్ వాడీ టీచర్లు స్వర్ణలత, రమాదేవి, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

● కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలోని ఒకటవ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ పక్వాడలో భాగంగా శనివారం బాలబాలికలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, అంగన్‌వాడీ టీచర్ ఎండీ హాజీరా పాల్గొన్నారు.

● పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి, బొంపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను బసంత్‌నగర్ ఎస్‌ఐ స్వామి శనివారం పరిశీలించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించామని ఎస్సై తెలిపారు.

● అంతర్గాం : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌తో పాటు రామగుండం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను శనివారం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ సందర్శించారు. గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, రామగుండం సీఐ అజయ్‌బాబు, అంతర్గాం, రామగుండం ఎస్‌ఐలు వెంకటస్వామి, సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

● కళ్యాణ్‌నగర్ : వైశ్యులను అన్నిరకాలుగా ఆదుకోవాలని వైశ్య సంఘం అధ్యక్షుడు నటరాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో చిదురాల రవీందర్, యాద వెంకటరమణ, కిశోర్, రాజు పాల్గొన్నారు.

● ధర్మారం : లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో ఉన్న రాజకీయ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు. ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో అన్ని రాజకీయ పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలు, తోరణలను తొలగించారు.

● సుల్తానాబాద్ : ఎన్నికల కోడ్ అమలు కావడంతో సుల్తానాబాద్ పట్టణంలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, పోస్టర్లను తొలగించారు. మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్ ఆదేశాలతో సిబ్బంది శనివారం వాటిని తొలగించారు.

లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం


లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి శ్రీనివాసరావు



నందిమేడారం కోర్టులో కేసును పరిష్కరిస్తున్న జడ్జి వెంకటసచిన్‌రెడ్డి

కోల్‌సిటీ, మార్చి 16: లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం జరుగుతుందని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి టీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం గోదావరిఖని అదనపు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో జాతీయ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షలతో సాధించేది ఏమి లేదని, రాజీమార్గమే రాజమార్గమన్నారు. లోక్ అదాలత్‌తో రాజీకుదుర్చుకున్న కేసులకు ఎలాంటి అప్పీల్లు ఉండవని చెప్పారు. క్రిమినల్ కేసులు, చెక్కు నిరాధరణ కేసులు, మోటార్ వాహనాలు,



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న సుల్తానాబాద్ జడ్జి ప్రియాంక

బీమా కేసులు, సివిల్ కేసుల్లో ఇరు పక్షాలను రాజీ కుదిర్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్, వహిదా పర్వీన, గోదావరిఖని ఏసీపీ మడక రమేష్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎక్సైజ్ సీఐ మంగ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేడ చక్రపాణి, ప్రధాన కార్యదర్శి బోడ సమ్మయ్య, లోక్ అదాలత్ సభ్యులు రాగిని, ప్రకాష్, రమేష్, రవికుమార్, ముచ్చకుమార్, చెలుకల పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం : ధర్మారం మండలం నందిమేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి ఎన్. వెంకటసచిన్‌రెడ్డి లోక్‌అదాలత్ నిర్వహించారు. ప్రస్తుతం కోర్టు పరిధిలో 200కేసులు పరిష్కారం జరుగుతాయని ఆయన వివరించారు. లోక్‌అదాలత్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నార అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అకారి రాజేశం, లోక్ అదాలత్ సభ్యులు గడ్డం లింగారెడ్డి, నూనే సత్యనారాయణ, ప్రకాష్, సంపత్, రజిత, సందీప్‌కుమార్, రమణ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీకి సంబంధించిన కేసులను జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక విచారించారు. ఈ లోక్‌అదాలత్‌లో శనివారం పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, డ్రంకెన్ డ్రైవ్ కేసులకు సంబంధించి 230 కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియోషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏపీపీ శ్యామ్‌ప్రసాద్, ఏజీపి మేకల తిరుపతిరెడ్డి, లోక్‌అదాలత్ మెంబర్ ఆలూరి శ్రీనివాస్‌రావు, ఎస్‌ఐలు శ్రావణ్‌కుమార్, శ్రీధర్, ఓంకార్‌యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులపై శ్రద్ధ వహించాలి : కలెక్టర్

పెద్దపల్లి కల్చరల్, మార్చి 16 : విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలలోని ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం పెద్దపల్లి అమర్‌నగర్‌లోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్, పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం అదేప్రాంగణంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. వెంట పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, ప్రధానోపాధ్యాయురాలు మంజులత, ఎంఈవో సురేందర్ కుమార్, ప్రత్యేక అధికారి తిరుపతిరావు పాల్గొన్నారు..

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

పెద్దపల్లి రూరల్, మార్చి 16 : మండలంలోని బ్రాహ్మణపల్లి, రాగినేడు గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరైన నిధులతో శనివారం సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బండారి రాంమ్మూర్తి, ఎంపీటీసీలు ఎడెల్లి శంకరయ్య, పుప్పాల నిర్మల-శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లీలావతి-తిరుపతి, మాజీ ఎంపీటీసీ తోడేటి తిరుపతి, పరమేష్, గుమ్మడి విజయ్, పడాల సత్యనారాయణ, దెవెందర్‌రావు, పోచాలు, నాగపూరి నర్సయ్య, పర్సరాములు, బాలసాని రవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మంథని, మార్చి 16: రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న, విద్యారంగంలో నెలకొన్న పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ముఖ్యనేతల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయిలుగా ఉన్న నాలుగు డీఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బండిపెల్లి పరశురామ్, రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సూద రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి, కార్యదర్శులు గుంటి ఎల్లయ్య, రావుల రమేష్, రాములు, కోల రాజమల్లు, దేవదానం, చంద్రశేఖర్, రాంబాబు, కుమారస్వామి, శ్రీనివాస్, బాలయ్య, రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు సరికాదు

కళ్యాణ్‌నగర్, మార్చి 16: గోదావరిఖని కార్మికశాఖ కార్యాలయ లేబర్ ఆఫీసర్‌పై కొంత మంది అసత్య ఆరోపణలు చేయడం సరికాదని గృహ నిర్మాణ సంఘం నాయకులు సీహెచ్ నారాయణ, వెంకటేష్ అన్నారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కుల వృత్తులకు లేబర్ ఆఫీసర్ సహాయసహకారాలు అందిస్తున్నారని, కార్మికులకు లేబర్ కార్డులు, వారికి కావాల్సిన పథకాలను అందిస్తూ కార్మికులను ఆదుకుంటుండగా కొంతమంది సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు అశోక్, మాదాసు మహేష్, రమేష్, మోహన్, బానేష్, మధు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలి

సుల్తానాబాద్, మార్చి 16: విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని ఎంఈవో సురేందర్ అన్నారు. స్థానిక కేరళ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన పలు ప్రదర్శనలను తిలకించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ మాట్లాడుతూ ఇలాంటి సైన్స్‌ఫెయిర్‌లతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సిజ్జు ఎస్ నాయర్, వైస్‌ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై బీఆర్‌ఎస్ నిరసనలు


నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు


ధర్మారంలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గోదావరిఖని, మార్చి 16: కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కుతోందని, బీఆర్‌ఎస్ పార్టీపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు. కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం గోదావరిఖని చౌరస్తాలో నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు సమాచారం లేకుండా కవితను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, ప్రశ్నించే ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేయడం, ఈడీ కేసులతో ఇతర రాజకీయ పార్టీలను భయపెడుతున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బీజేపీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. కార్పొరేటర్లు పెంట రాజేష్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజిని, నాయకులు బొడ్డు రవీందర్, మురళీధర్‌రావు, చల్లగురుగుల మొగిలి, జాహిద్‌పాషా, మెతుకు దేవరాజు, పిల్లి రమేష్, అడప శ్రీనివాస్, మాదాసు రామూర్తి, తోకల రమేష్, జక్కుల తిరుపతి, నిజాముద్దీన్, అంజయ్య, బలయ్య, ప్రభంజన్‌రెడ్డి, సంధ్య, పద్మ, రామకృష్ణ, రాయలింగు పాల్గొన్నారు.

ధర్మారం : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ శనివారం ధర్మారంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి రాస్తారోకోను విరమింపజేశారు. జిల్లా సహకార సంఘాల చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు పూస్కూరి జితేందర్‌రావు, రామారావు, దొనికేని తిరుపతి, నోముల వెంకట్‌రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

మంథని : ఎమ్మెల్సీ కవితని ఈడీ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్-బీజేపీల కుట్రలో భాగమే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని బీఆర్‌ఎస్ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం పోలీసులు వచ్చి ఆందోళన విరమింపజేశారు.

పెద్దపల్లిటౌన్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు అమానుషమని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. కవిత అరెస్టును నిరసిస్తూ బస్టాండ్ వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈడీ, ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నల్ల జెండాలు, ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. బండారి శ్రీనివాస్, మర్కు లక్ష్మన్, ఉప్పు రాజ్‌కుమార్, ఫహీం, కళ్యాన్ తదితరులు పాల్గొన్నారు.



సంస్థలో పెరుగుతున్న వసూళ్లు..

- హెచ్‌ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్

గోదావరిఖని, మార్చి 16: సింగరేణి రోజురోజుకు వసూళ్ల రాజాలు పెరిగిపోతున్నారని హెచ్‌ఎంఎస్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌జీ-1లో అండర్‌మేనేజర్‌గా పనిచేసే ఓ వ్యక్తిని ఎస్టేట్‌లో నియమించి బూడిద, ఇసుక, సిమెంట్‌లో కమీషన్లు వసూలు చేస్తున్నారని, ఈ అధికారి క్వార్టర్లు అద్దెకు ఇస్తున్నారంటూ తప్పుడు సమాచారాన్ని యాజమాన్యానికి ఇస్తున్నాడని, పోచమ్మ మైదానంలో నిర్మాణాల కోసం రూ.90లక్షలు లంచం తీసుకున్నది వాస్తవం కాదా అని ఆయన అన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో సింగరేణి క్వార్టను కూలగొట్టడం సరైందికాదని, నిబంధనలకు విరుద్ధంగా క్వార్టర్లను ఎలా కూలగొడతారని అధికారులను ప్రశ్నించారు. ఆర్‌సీవోఏ క్లబ్ నుంచి రోడ్డు వెడల్పు పెట్టకుండా భాస్కర్‌రావు భవన్‌నుంచి పెట్టడంలో ఆంతర్యమేమిటన్నారు. నోటీసులు ఇచ్చిన కార్మికులను తిలక్‌నగర్‌లో క్వార్టర్లు తీసుకోవాలని హుకుం జారీచేశారని, రోడ్డు వెడల్పు చేస్తే ఊరుకోమని, కార్మిక కుటుంబాలను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళతామన్నారు. ఏఐటీయూసీ సింగరేణి యాజమాన్యానికి రూ.50 లక్షలు బకాయి ఉందని, ఐఎన్‌టీయూసీ నాయకుడు జనక్ ప్రసాద్ కూడా అక్రమంగా క్వార్టర్‌లో నివాసముంటున్నాడని, ఆ క్వార్టర్ హర్కాల వేణుగోపాల్ పేరు మీద ఉందని, రూ.25లక్షలు బాకీ ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తోట వేణు, శంకర్, రవి, భాస్కర్, దాసు, దేవ పాల్గొన్నారు.

ఓసీపీ-1 అధికారులను అభినందించిన సీఎండీ

యైటింక్లయిన్‌కాలనీ, రామగిరి, మార్చి 16: ఉత్తమ పనితీరును కనబర్చిన ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారులు, ఉద్యోగులకు సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అభినందించారు. ప్రాజెక్టు ఉద్యోగులు ఆదర్శవంతమైన పనితీరును కనబర్చి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ప్రొడక్షన్ డేలో భాగంగా శుక్రవారం అత్యధికంగా 18,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు శనివారం ఓసీపీ-1 అధికారుల బృందంతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్ ఎన్వీకే శ్రీనివాస్‌తో కలిసి సీఎండీ బలరాం సమావేశమయ్యారు. రోజువారి లక్ష్యానికి అదనంగా 5000 టన్నులు సాధించడం ఉద్యోగల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఓసీపీ-1 ప్రాజెక్టు ఉత్పత్తి, ఉత్పాదకతతో ముందు వరుసలో ఉండి ప్రాజెక్టును నంబర్ స్థానంలో నిలపడం శుభపరిణామమని పేర్కొన్నారు. అంకిత భావంతో పనిచేసే సంస్థ పురోభివృద్ధి చెందుతుందని, సమష్టి కృషి ఫలితంగా ఇటువంటి విజయాలను సాధించవచ్చనే విషయాలను ఓసీపీ-1 ఉద్యోగులు నిరూపించారన్నారు. యువ ఉద్యోగులు, సీనియర్లు సమన్వయంతో పని చేయడం హర్షించదగిన విషయమని అన్నారు. సింగరేణిలో మొదటి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు అయిన ఓసీపీ-1 ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాలో మెరుగైన ఫలితాలు సాధిస్తూ ఇతర గనులకు ఆదర్శంగా నిలుస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ సంస్థ అభివృద్ధికి దోహదపడాలని సీఎండీ బలరాం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జి జీఎం, ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, డీజీఎం(ఐఈ) చంద్రశేఖర్, పీఈ శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్‌హరిజన్, పర్సనల్ మేనేజర్ రవీందర్, డీవైపీఎం గుర్రం శ్రీహరి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు డీటీ రావు, గడ్డం తిరుపతి పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఓసీపీ-1 అధికారుల బృందం

కారుణ్య నియామక పత్రాల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, మార్చి 16: కారుణ్య నియామకాల్లో భాగంగా ఆర్జీ-2 జీఎం శనివారం జీఎం సూర్యనారాయణ 10 మందికి నియామక పత్రాలను అందజేశారు. ఏరియా పరిధిలో మరణించిన, మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన 10మంది మాజీఉద్యోగుల వారసులు ఉద్యోగాలు సాధించారు. వారికి ఏరియాలో పరిధిలో పోస్టింగ్ ఇచ్చారు. వారసత్వంగా వచ్చిన ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజరీ లేకుండా క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలతో విధులు నిర్వహించాలని సూచించారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ జిగురు రవీందర్, డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్, డీజీఎం(ఐఈ)మురళీకృష్ణ, పర్సనల్ అధికారలు అనిల్ కుమార్, వంశీధర్, ఎస్‌ఎస్‌ఓ మహమ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి రూరల్, మార్చి 16: పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న బీకాం విద్యార్థులు శాతవాహన యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్‌మెంట్ డిపార్ట్‌మెంట్ నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి కామర్స్ మీట్ వికల్పలో వివిధ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లక్ష్మీ నరసయ్య, వైస్ ప్రిన్సిపాల్ నితిన్ ఐక్యూఏసి కోఆర్డినేటర్ మేజర్ ఆర్ సంజీవ్ కామర్స్ విభాగాధిపతి ఆర్.రామకృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

చెక్కులు పంపిణీ

పెద్దపల్లిటౌన్, మార్చి 16: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పంపిణీ చేశారు. స్థానిక ఐబీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మొత్తం 13 లక్షల 68 వేల 5 వందల రూపాల చెక్కులు మంజూరు అయ్యాయని మొత్తం 59మంది బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బండారి రాంమూర్తి, నూగిళ్ళ మల్లయ్య, భూతగడ్డ సంపత్, మినుపాల ప్రకాష్‌రావు, ఎల్ రాజయ్య, ఉనుకొండ శ్రీధర్, తూముల శ్రీనివాస్ తదితరులున్నారు.

●ఓదెల మార్చి 16: మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.37.42 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు పంపిణీ చేశారు. తహసీల్దార్ యాకయ్య, ఎంపీడీవో తిరుపతి, ఆర్ఐ రాజేందర్, చీకట్ల మొండయ్య, బోడకుంట శంకర్, గోపు నారాయణరెడి పాల్గొన్నారు.

బీసీ మహిళను మున్సిపల్ చైర్మన్‌గా ప్రకటించాలి

మంథని, మార్చి 16: బీఆర్‌ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ కూడా బీసీ మహిళను మంథని మున్సిపల్ చైర్మన్‌గా ప్రకటించాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, బీఆర్‌ఎస్ నాయకుడు తగరం శంకర్‌లాల్‌లు అన్నారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కాయితీ సమ్మయ్య, వెల్పుల గట్టయ్య, మంథని లక్ష్మణ్, పెగడ శ్రీనివాస్, మిట్ట సత్యనారాయణ, రేడ్డ శ్రీనివాస్, కనవేన శ్రీనివాస్, పోట్ల శ్రీకాంత్, మల్లయ్య పాల్గొన్నారు.

ట్రినిటి డిగ్రీ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్



నియామక పత్రాలు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లి కల్చరల్, మార్చి 16: ట్రినిటి డిగ్రీ, పీజీ కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు, డిగ్రీ చదివిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ నిర్వహించారు. టెలిపెర్మార్మన్స్ గూగుల్ క్లయింట్ రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ, ఫిన్ ఎక్స్పార్ట్, ఏకే అసోసియేట్స్, బీవీఆర్ సర్వీసెస్, స్ఫూర్తి, స్పందన ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొనగా 166 మంది విద్యార్థులు రిజిష్టర్ అయి 69 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వారికి మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ నీతారెడ్డి, పవిత్ర భవాని, శివలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ట్రినిటిలో ఫేర్‌వెల్ డే

పెద్దపల్లి రూరల్, మార్చి16: మండలంలోని కాసులపల్లి ట్రినిటి పాఠశాలలో శుక్రవారం రాత్రి 10వ తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్‌డే నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ బాపురెడ్డి మాట్లాడుతూ పది వార్షిక పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి.

'గజ్జెల కాంతంకు పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇవ్వాలి'

కమాన్‌పూర్, మార్చి 16 : తెలంగాణ ఉద్యమకారుడు గజ్జెల కాంతంకు పెద్దపల్లి ఎంపీ టిక్కెట్ ఇవ్వాలని రాష్ట్ర మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని, పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్, పెద్దపల్లి స్థానాలను మాదిగలకే కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్, నాయకులు కృష్ణ, సంతోష్, రాజు, రాయలింగు, పోచం, నర్సయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యంపై దృష్టి సారించాలి

మంథని, మార్చి 16: విద్యార్థులు లక్ష్యంపై దృష్టి సారించాలని మంథని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ వెంకటకృష్ణలు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ బాలుర పాఠశాలలో మంథని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ వెంకటకృష్ణలు పాఠశాల పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పన్నులు, చాకుమర్లు, ఎరేజర్స్, పెన్సిల్స్‌ను శనివారం బహుకరించారు. సమావేశంలో పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం రవికుమార్, రాజిరెడ్డి, డాక్టర్ దొమ్మటి రవి మహేందర్, ఉమా సుందరి, శ్రీనివాస్, శంకర్, వినీత, శారదలు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

మంథనిరూరల్, మార్చి 16: గత విద్యా సంవత్సరంలో ఎక్లాస్‌పూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని శనివారం అందజేశారు. పరీక్షా సామాగ్రిని అందజేసిన విద్యార్థులు శ్రీనివాస్, శివమణి, కోమల్ కుమార్, చరణ్‌లను ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

●ధర్మారం, మార్చి16: ధర్మారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు శనివారం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ సిరిపురం సత్యనారాయణ పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. 50మంది విద్యార్థులకు 5వేల విలువ చేసే పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ జోన్ చైర్మన్ సురేందర్ ,అధ్యక్షుడు కొత్త మోహన్, ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు'

సుల్తానాబాద్, మార్చి 16: వేసవి కాలంలో సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు మంచినీటి సరఫరా చేసే బావిని ఆమె మున్సిపల్ సిబ్బందితో కలసి పరిశీలించారు. ఎక్కడ లీకేజీలు ఏర్పడినా యుద్ధప్రాతిపదికన వాటిని మరమ్మత్తు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

'పేదలకు అండగా ఆలయ ఫౌండేషన్'


మాట్లాడుతున్న సీపీ శ్రీనివాసులు

పాలకుర్తి, మార్చి16: మండలంలోని బసంత్‌నగర్ ప్రాంతానికి చెందిన ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి స్థాపించిన ఆలయ ఫౌండేషన్ పేదలకు కొండంత అండగా నిలుస్తోందని రామగుండం సీపీ శ్రీనివాసులు అన్నారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యశిబిరానికి శనివారం ముఖ్యఅతిథిగా సీపీ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, బసంత్‌నగర్ ఎస్‌ఐ ఆర్ స్వామి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్, పాలకుర్తి జడ్పిటీసి కందుల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.